
# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 228 | వరంగల్ | గురువారం, 04 జూన్ 2026 | పేజీలు : 02

ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి 2



## ప్రపంచ పర్యావరణ దినోత్సవ

# పోస్టర్ ఆవిష్కరణ

**జనగామ, పాలకుర్తి వాణి :** 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా.. ఈ నెల 5 న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించనున్నారు. కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్లాస్టిక్ కాలుష్య అవగాహనకు సంబంధించిన వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.



## ఇసుక సరఫరాకు


# ఈ–సాండ్ పోర్టల్

- వేగంగా, సులభతరంగా ఇసుక కొనుగోలుకు అవకాశం
- జనగామ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగామ, పాలకుర్తి వాణి:** జిల్లాలో నిర్మాణ పనులకు అవసరమైన ఇసుకను పారదర్శకంగా, వేగంగా, సులభతరంగా అందించేందుకు గాను రూపొందించిన ఈ సాండ్ బుకింగ్ పోర్టల్‌ను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. నిర్మాణాలకు అవసరమైన ఇసుక, మొరం వంటి ఖనిజాలను ప్రజలు ఇకపై సులభంగా బుక్ చేసుకునే విధంగా ఈ సాండ్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. అక్రమ ఇసుక రవాణాను అరికట్టడం, ప్రజలకు పారదర్శకంగా ఖనిజాల సరఫరా చేయడం ఈ సాండ్ వ్యవస్థ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. మీసేవా కేంద్రాలు, తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలు, కలెక్టరేట్ కార్యాలయం ద్వారా ఈ సాండ్ పోర్టల్‌లో ఇసుక, గ్రావెల్, మొరం, తదితర నిర్మాణ సామగ్రిని బుక్ చేసుకోవచ్చన్నారు. జనగామ ఆర్డీఓ గోపీరాం, ఘనపూర్ (స్టేషన్) ఆర్డీఓ కిరణ్ ప్రకాష్, ఏపీజీ శర్మ, అన్ని మండలాల తహసీల్దార్లు, ఈడీఎం గౌతమ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.







### పక్కా యాక్షన్ ప్లాన్‌తో

# గ్రామ, వార్డ్ సభలు

**పాలకుర్తి వాణి, జనగామ :** ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం నుండి నిర్వహించనున్న గ్రామ, వార్డ్ సభలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. ప్రజపాలన ప్రగతి ప్రణాళిక లో భాగం గా రేపటి నుండి నిర్వహించే గ్రామ, వార్డ్ సభల ఏర్పాట్ల మీద అలాగె అవగాహన కల్పించాలిసిన అంశాల మీద వివిధ శాఖల జిల్లా మండల, గ్రామ స్థాయి అధికారులు,మండల స్పెషల్ అధికారులు, గ్రామ సభ ల స్పెషల్ అధికారుల కి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం మెయిన్ కాన్ఫరెన్స్ హల్ లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు.

**ధాన్యాన్ని తరలించాలి**

జిల్లా లో ధాన్యం కొనుగోలు, రవాణా ప్రక్రియ తుది దశ కి చేరుకున్న నేపథ్యంలో... అధికారులు మరింత పర్యవేక్షణ చేస్తే త్వరగా కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యం మిల్ లకు రవాణా అవుతుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. మినీ కాన్ఫరెన్స్ హాల్లో ధాన్యం కొనుగోళ్ల పురోగతిపై అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోంతో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులతో బుధవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.



# మహిళలను కోటీశ్వరులను చేస్తాం..

**– జనగామ ఏఎంసీ చైర్మన్ శివరాజ్ యాదవ్**




**పాలకుర్తి వాణి, జనగామ :** మహిళలను అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ అన్నారు. జనగామ మండలం మరిగడి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మహిళా శక్తి ద్వారా ఏర్పాటు చేసిన రైతు సేవా కేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలకు పావలా వడ్డీ రుణాలు, సబ్సిడీపై ఎరువుల దుకాణాలు, రైస్ మిల్లులు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సులు, సోలార్ ప్లాంట్లు వంటి రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ ప్రభుత్వం మహిళా సాధికారతకు ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రైతులు రైతు సేవా కేంద్రం ద్వారా వడ్లు, విత్తనాలు, పురుగుమందులు తదితర వ్యవసాయ అవసరాలను పొందుతూ ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మహేష్, సర్పంచ్ కర్రె పరశురాములు, ఏఎంసీ డైరెక్టర్ నామాల శ్రీనివాస్, ఏపీఎం శంకరయ్య, సీసీ స్వప్న, గ్రామ కార్యదర్శి ప్రవీణ్, ప్రజాప్రతినిధులు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి

**పాలకుర్తి వాణి, జనగామ :** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి కాలుష్య నివారణకు కృషి చేయాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ధర్మకంచ ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి పిలుపునిచ్చారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి, కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం 'సే నో టు సింగిల్ యూజ్ ప్లాస్టిక్' అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, పోస్టర్లను విడుదల చేసి విజేతలకు సర్టిఫికెట్లు అందజేశారు. ప్రిన్సిపాల్ పావని కుమారి మాట్లాడుతూ ప్రస్తుతం ప్లాస్టిక్ వినియోగం పెరగడంతో పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతోందన్నారు. కాలుష్యాన్ని అరికట్టేందుకు విద్యార్థుల్లో అవగాహన పెంపొందించాలని సూచించారు. ప్రపంచ పర్యావరణ




దినోత్సవం-2026 సందర్భంగా "వన్ ఎర్త్, వన్ చాన్స్" నినాదాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ వస్కుల శ్రీనివాస్, మరిపెల్ల రవిప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

WANTED
విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341